క్లుప్తంగా

బోథ్ ఎమ్మెల్యేకు సన్మానం



అనిల్‌జాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయానికి శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వచ్చారు. ఈసందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాజగంగన్న, ప్రదీప్, సుమన్, శ్రీనివాస్, రాజు, రాకేశ్, మురళి, ప్రశాంత్‌రెడ్డి, మహేందర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో పేద కుటుంబానికి చెందిన కొమిరెల్ల డిపి రాజన్న కుమారుడు వరుణ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈవిషయమై మార్చి 26న సాక్షిలో ఆపన్నహస్తం కోసం ఎదురు చూపు శీర్షికన కథనం ప్రచురితం కాగా దాతలు స్పందించారు. శనివారం స్థానిక అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పోగు చేసిన రూ.5వేలను సాయంగా పేదకుటుంబానికి అందించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మేస సతీశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, జన్నారపు శంకర్, ద్యావతి రాజేశ్వర్, ప్రణీత్, త్రివేందర్, గంగేశ్, తిరుమలేష్, నవీన్ ఉన్నారు.

వైభవంగా పల్లకిసేవ

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పురాతన దేవరకోట ఆలయంలో శనివారం వైభవంగా పల్లకిసేవ నిర్వహించారు. పల్లకిలో శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను ఉంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. గోవిందా నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం అర్చకులు నవీన్ భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి



పనులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నర్సాపూర్(జి): అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని చాక్‌పల్లి ఉర్దూ మీడియం పాఠశాల, టెంబుర్ని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలత, సీనియర్ అసిస్టెంట్ అనంత విశ్వేశ్వర్, పంచాయతీ కార్యదర్శి నరేశ్‌కుమార్ పాల్గొన్నారు.

భక్తి మార్గంలో పయనించాలి

కుంటాల: ప్రజలు చెడు మార్గం వీడి భక్తిమార్గంలో పయనించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంత్ నిరంకార్ మిషన్ సద్గురు జ్ఞాన ప్రచార జోనల్ ఇన్‌చార్జి శ్రీమతి మోహిని ఆహూజా అన్నారు. శనివారం కుంటాలలోని ప్రాచీన శ్రీకృష్ణ దేవాలయంలో భక్తులకు ప్రవచనాలు బోధించారు. ఆధ్యాత్మిక మనస్తత్వం ఉన్న వారు ఏకాగ్రతతో ధ్యానం చేస్తే భగవంతుడి దర్శన భాగ్యం కలుగుతుందని పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

దిలావర్‌పూర్: మండల కేంద్రంలో ఓమౌజయ ఇంటర్నేషనల్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ ప్రారంభించారు. నాయకులు వి.సత్యనారాయణగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, అసోసియేషన్ సభ్యుడు పురుషోత్తం, ముత్యం, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిక్షణ ప్రారంభం



శిబిరంలో విద్యార్థులతో మధుసూదన్

సారంగాపూర్: మండలంలోని చించోలి(బి) జెడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని శనివారం ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓ మధుసూదన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు, టీవీలు, సెల్‌ఫోన్‌కు బానిస కాకుండా పాఠశాలలో సాఫ్ట్‌బాల్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శిక్షణ ఉదయం, సాయంత్రం ఉంటుందని.. సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పీఈటీ, సీనియర్ క్రీడాకారిణి జ్యోతి, తదితరులు ఉన్నారు.

ఇంటికే ఓటరు చీటీలు

- పోలింగ్‌శాతం పెంచేందుకు అధికారుల చర్యలు
- క్షేత్రస్థాయిలో పంపిణీ చేస్తున్న బీఎల్‌వోలు
- 7లోగా ప్రక్రియ పూర్తికి ఆదేశాలు



భైంసాలోని కిసాన్‌గల్లీ ప్రాంతంలో ఓటరుకు చీటీ అందిస్తున్న ఎన్నికల సిబ్బంది

భైంసాటౌన్: పోలింగ్‌శాతం పెంచడంతోపాటు పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు ఎన్నికల సంఘం పలు చర్యలు తీసుకుంటుంది. ఈనెల 13న పోలింగ్ సందర్భంగా ఎన్నికల అధికారులు తమ విధుల్లో బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఓటరు తుదిజాబితా ప్రకటించగా.. పోలింగ్ కేంద్రాల వద్ద తుదిజాబితాలు ప్రదర్శించారు. అలాగే బీఎల్‌వోలు ఇంటింటికీ తిరుగుతూ పోలింగ్ కేంద్రం, పోలింగ్ తేదీ, తదితర వివరాలతో కూడిన ఓటరు సమాచార చీటీలను అందిస్తున్నారు. పోలింగ్ కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈనెల 7లోగా పంపిణీ ప్రక్రియ పూర్తి చేయనున్నారు. చీటీలపై ఓటరు ఫొటో లేకపోవడంతో బీఎల్‌వోలకు పంపిణీలో ఇబ్బంది ఏర్పడుతోంది.

నియోజకవర్గంలో ఇలా..

ముథోల్ నియోజకవర్గంలో మొత్తం 311 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాల వారీగా పోల్ (ఓటరు) చీటీలు పంపిణీ చేయిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో చీటీల పంపిణీలో కొంత జాప్యం నెలకొంది. ఓటరు ఫొటో, ఇంటి నంబరు లేకపోవడంతో పంపిణీకి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కొత్త ఓటర్ల వివరాలు తెలియకపోవడంతో తెలిసిన వారిని అడిగి, లేదా ఓటరు జాబితాలో ఫొటోల ఆధారంగా గుర్తు పట్టి పంపిణీ చేస్తున్నారు.

చిరునామా తెలిసేలా మ్యాప్..

ఈసారి పోల్ చీటీలపై పోలింగ్ తేదీ, క్యూఆర్ కోడ్, పోలింగ్ సమయం, పోలింగ్ కేంద్రం సంఖ్య, ఎపిక్ నంబర్‌తోపాటు వెనకాల పోలింగ్ కేంద్రం మ్యాప్ ముద్రించి ఉంది. దీంతో ఎన్నికల రోజున ఓటర్లు చిరునామా కోసం ఇబ్బంది పడకుండా నేరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లేలా మ్యాప్ ముద్రించారు. మరింత సమాచారం కోసం బీఎల్‌వో పేరు, ఫోన్ నంబర్ సైతం ముద్రించారు.

ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం గుర్తించిన 12 కార్డుల్లో ఒకదానితోపాటు ఓటరు చీటీ తీసుకొని పోలింగ్ కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. అందులో భాగంగా ఇప్పటికే ఓటరు చీటీల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేశారు. ఒకవేళ ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో లేకుంటే పోలింగ్ రోజున బీఎల్‌వోలను సంప్రదిస్తే చీటీలు అందిస్తారని అధికారులు పేర్కొన్నారు.

ఓటర్లకు సమాచారం తెలిపేలా..

పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్‌శాతం పెంపే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. ఓటర్లకు పోలింగ్ కేంద్రం సమాచారం తెలిపేలా ఓటరు సమాచార చీటీలను ఇంటి వద్దకే వెళ్లి సిబ్బంది అందిస్తున్నారు. ఈనెల 7లోగా పంపిణీ పూర్తి చేయాలని సంబంధిత బీఎల్‌వోలకు సూచించాం. ఓటరు చీటీలు అందనివారు పోలింగ్ రోజున కేంద్రాల వద్ద బీఎల్‌వోలను సంప్రదించాలి.

– కోమల్‌రెడ్డి, ఏఆర్‌వో, భైంసా

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపుతా

- బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు



కుభీర్‌లో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి సక్కు

కుభీర్: ఆశీర్వదించి.. గెలిపిస్తే ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేసి చూపుతానని బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ఆత్మీయ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు అభ్యర్థులు దొరకక.. మన పార్టీ వారిని చేర్చుకొని టికెట్లు ఇచ్చారని విమర్శించారు. పార్టీ నుంచి దొంగలు వెళ్లిపోయారని.. నమ్మకమైన కార్యకర్తలు పార్టీలోనే ఉన్నారన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి తనను గెలిపించాలని సక్కు కార్యకర్తలను కోరారు.

ప్రైవేటు పరం చేస్తున్న కేంద్రం..

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. డిసెంబర్9న రుణమాఫీ చేస్తానన్న హామీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. బీజేపీ ఎంపీ టికెట్ కేటాయించిందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే సక్కును గెలిపించాలని కోరారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, నాయకులు పి.రమాదేవి, గాడె విలాస్, కొమ్రేవార్, అనిల్, గంగాచరణ్, మోహినొద్దీన్ ఉన్నారు.

కుంటాల: కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు పేర్కొన్నారు. శనివారం కుంటాల మండలంలోని కల్లూర్‌లో లోకేశ్వరం, కుంటాల మండలాల పార్టీ కార్యకర్తలకు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, పడకంటి రమాదేవి, విలాస్ గాదేవార్, కిరణ్ కొమ్రేవార్, ఉద్ధవ్ కాంబ్లే, పార్టీ మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): కేసీఆర్ నాయకత్వంలోనే ముందుకు సాగుదామని బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి రాంకిషన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అంజనీ తండాలో బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడారు. మళ్లీ రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కార్యకర్తలు నిరాశ పడొద్దన్నారు. అంజనీతండా నాయకుడు జాదవ్ శ్రీనివాస్ , జెడ్పీ కోఆప్షన్ సభ్యులు సుభాశ్‌రావు, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి సుధాన్, అంబర్‌సింగ్, రాథోడ్ గంగారాం, శంకర్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండలంలోని గొడిసేర్యాలలో పెంబి జెడ్పీటీసీ జానుబాయి ఉపాధి కూలీల వద్దకు సక్కును గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ రాజునాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐలయ్యయదవ్, గోపి, మాణిక్యరావ్, శంకర్, అజయ్, రాజలింగం కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్ దుష్ప్రచారం తిప్పికొట్టాలి

ఖానాపూర్: కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్‌నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ మండల బూత్ స్థాయి నాయకులతో మాట్లాడారు. రాజగంగన్న, రాజు, వాల్‌సింగ్, గజేందర్, విజయ్, ధర్మరాజు, గాంధీ, రాజేశ్వర్, మహేందర్, దేవన్న, నవీన్ ఉన్నారు.

తానూరు: మండలంలోని ఖర్బాలలో ఉపాధి కూలీల వద్దకు సక్కును గెలిపించాలని బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి, నాయకులు ప్రచారం చేశారు. విష్ణువర్ధన్‌రెడ్డి, శివదాస్ పటేల్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి

- తమిళనాడు యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీనిధి
- సుగుణను గెలిపించాలని నేతల ప్రచారం



లక్ష్మణచాంద: పొట్టపెల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న శ్రీనిధి

లక్ష్మణచాంద: కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమవుతుందని తమిళనాడు యూత్ కాంగ్రెస్ జనరల్ కార్యదర్శి శ్రీనిధి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పొట్టపెల్లిలో పర్యటించి స్థానిక నాయకులతో కలిసి ఆత్రం సుగుణను గెలిపించాలని ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడారు. పేదప్రజల కోసం ఉపాధిహామీ పథకం తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. జిల్లా ప్రజల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, నరేశ్‌రెడ్డి, ఈటెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కడెం: మండలంలోని దిల్దార్‌నగర్‌లో శనివారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనిగారపు కమలాకర్, నరేశ్, గంగన్న, చంద్రశేఖర్, కనకయ్య, నితిన్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని లక్ష్మీనగర్ తండాకు చెందిన బాలు, చిన్న ఆనంద్, శంకర్, వెంకటేశ్, పెంటయ్య, చందర్‌తో పాటు 30 మంది కాంగ్రెస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్ సమక్షంలో పార్టీలో చేరగా.. ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

నిర్మల్ సభకు రావాలి..

సోన్: జిల్లాకేంద్రంలోని క్రషర్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించే జన జాతర సభలో రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారని.. అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కూచన్‌పెల్లి గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. మోహినొద్దీన్, సుంకరి రాజేశ్వర్, అర్జున్ లింగన్న, ఈలసరం లింగన్న తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: జిల్లా కేంద్రంలోని క్రషర్‌గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించే జనజాతర సభకు జన సమీకరణలో భాగంగా జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి శనివారం కౌట్ల(బి)లో పర్యటించారు. ఈసందర్భంగా ఉపాధిహామీ కూలీలను కలిసి సభకు రావాలని కోరారు. ఈయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దశరథ రాజేశ్వర్, అట్ల పోతారెడ్డి, భీంరావు, తేజు, భోజన్న, కార్యకర్తలు ఉన్నారు.

లోకేశ్వరం: మండలంలోని వట్టోలి, పుస్పూర్, లోకేశ్వరం, గడ్‌చాంద గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, వైస్ ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి, రాజేశ్వర్, ముత్తగౌడ్, నర్సారెడ్డి, చిన్నారెడ్డి, సాయారెడ్డి, సుధీర్‌రెడ్డి, సంగెం నర్సన్న ఉన్నారు.

లోకేశ్వరం: నిర్మల్‌లో నిర్వహించే జన జాతర సభకు ప్రజలు తరలిరావాలని కాంగ్రెస్ మండల కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

‘హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం’

- బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి
- నగేశ్‌ను గెలిపించాలని ప్రచారం



లక్ష్మణచాందలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి నగేశ్

లక్ష్మణచాంద: అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏలేటి మాట్లాడారు. నిర్మల్‌లో ఉన్న ఇద్దరు గురుశిష్యులు ఒకటేనని తాను గతంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత మూడు నెలలు గడవక ముందే మళ్లీ అధికారం కోసం కాంగ్రెస్‌లో చేరారని పేర్కొన్నారు. నేను గతంలో ఓడిపోయినా పదేళ్లు ప్రజల మధ్యే ఉన్నానన్నారు. ఎంపీగా నగేశ్‌ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

నిర్మల్‌కు రైలు మార్గం..

తనను ఎంపీగా గెలిపిస్తే ఆర్మూర్ నుంచి నిర్మల్ వరకు రైలు మార్గం తీసుకొస్తానని బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్ తెలిపారు. నిర్మల్ మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యనానాయణగౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి, రమేశ్, ముత్యంరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్‌లో ఉపాధి పనులు జరిగే చోటకు వెళ్లి బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మామడ: మండలంలోని పొన్కల్, కొరిటికల్ గ్రామాల్లో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి నగేశ్ మాట్లాడుతూ గెలిపిస్తే.. అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని పేర్కొన్నారు. నాయకులు అంజుకుమార్‌రెడ్డి, బాపురెడ్డి, రాజు పాల్గొన్నారు.

కుంటాల: దేశం కోసం బీజేపీకి ఓటు వేసి మరోసారి మోదీని ప్రధానిని చేద్దామని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని కల్లూర్, అందాకూర్, కుంటాల, ఓలా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, మండల కన్వీనర్ గుద్దేటి గంగాధర్, నర్సయ్య, ఎంపీటీసీలు కట్ట రవి, సుధాకర్, కోఆప్షన్ సభ్యులు గౌస్, పిప్పెర వెంగల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

కడెం: మండలంలోని బెల్లాల్‌లో బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేని శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సత్తెన్న, రమణారెడ్డి, తిరుమల్, కృష్ణ, మోహన్‌నాయక్, రమేశ్, రాజేశ్ ఉన్నారు.

ముథోల్: ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం మండలంలోని ముద్గల్, రాంటెక్ గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు నర్సాగౌడ్, శ్యాంరావు, రాంచందర్ తదితరులు ఉన్నారు.

సోన్: మండలంలోని మాదాపూర్‌లో పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. మాజీ ఎంపీపీ గంగన్న, హరీశ్‌రెడ్డి, పత్తి రాజు, అశోక్, నరేశ్, గంగారెడ్డి పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని దుర్గానగర్, మహవీర్‌తండా గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు విలాస్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. శ్రావణ్‌కుమార్, మంతెన గంగారెడ్డి, రాజేశ్వర్, కొరిపెల్లి రాజు, రాజలింగం, తిరుమలచారి, గోకుల్, సంతోష్, దావూజీనాయక్, తదితరులు ఉన్నారు.

‘కాంగ్రెస్ గెలుపునకు సహకరించండి’



ఎండీ జాబీర్ అహ్మద్‌తో సమావేశమైన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి మల్లేశ్, అర్జుమన్

భైంసాటౌన్: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపునకు సహకరించాలని ఆ పార్టీ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి ఎస్.మల్లేశ్ భైంసా మున్సిపల్ వైస్ చైర్మన్, ఎంఐఎం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎండీ జాబీర్ అహ్మద్‌ను కోరారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణకు మద్దతు తెలపాలని కోరారు. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణతోపాటు పార్టీ నాయకులు రెండ్రోజుల్లో సమావేశమై ఎన్నికలపై చర్చిస్తామని మల్లేశ్ పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అర్జుమన్, ఎంఐఎం నాయకులు ఫైజుల్లాఖాన్, ఆమెర్ అహ్మద్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే మార్నింగ్‌వాక్

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



మార్నింగ్ వాక్ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు

ఖానాపూర్: పట్టణంలో నెలకొన్న ప్రజాసమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. శనివారం పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్ పూర్తవగానే దశల వారీగా సమస్యలను పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని ప్రచారం చేశారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం సుభాశ్‌నగర్ కాలనీలో ఇటీవల గల్ఫ్‌లో మృతి చెందిన ఉప్పు నవీన్ కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం బాదనకుర్తి వెళ్లి తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన మంచికంటి శంకర్ కుటుంబాన్ని పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్, దయానంద్, గంగాధర్, తోట సత్యం, సతీశ్‌రెడ్డి, జన్నారపు శంకర్, సత్యనారాయణ, కిశోర్, రాజన్న, అహ్మద్, మీర్జా బేగ్, లక్ష్మీపతిగౌడ్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: సుగుణక్కను గెలిపించాలని మండలంలోని రేవోజీపేటలో ఎమ్మెల్యే బొజ్జు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీపీ సింగరి కిషన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్, నరేశ్ రెడ్డి, రమేశ్‌రావ్, శ్రీనివాస్, రాజన్న ఉన్నారు.

పలువురి చేరిక..

కడెం: ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్‌గుప్తా, పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓడ్నాల సత్తన్న, కుర్ర లక్ష్మణ్, శ్రావణ్, మల్లయ్య, శేఖర్, గంగాధర్, తదితరులు చేరారు. ఇందులో పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి, వెంకటేశ్ ఉన్నారు.

ఓటేసిన దివ్యాంగులు, వృద్ధులు



ఖానాపూర్ : ఓటు వేసినట్లు చూపుతున్న వృద్ధురాలు ఖాజా బేగం



లక్ష్మణచాంద: మునిపెల్లిలో ఓటు వేస్తున్న వృద్ధురాలు, పక్కన ఎన్నికల సిబ్బంది

ఖానాపూర్: మండలవ్యాప్తంగా దివ్యాంగులు, వృద్ధులతో పీవో పరమేశ్వర్, ఏపీవో చిన్నారెడ్డి పర్యవేక్షణలో ఎన్నికల సిబ్బంది ఓట్లు వేయించారు. పట్టణంలోని తిమ్మాపూర్‌కు చెందిన ఆశ జ్యోతి, షేక్ సాజిద్, నల్ల గంగవ్వ, ఖాజా బేగం, ఎండీ సాదిక్, పాతఎల్లాపూర్‌కు చెందిన కొక్కుల వెంకవ్వ, సత్తన్‌పల్లికి చెందిన ముస్కు మంగవ్వ, లావుడ్య పంజుబాయి, ముస్కు రవీందర్‌రెడ్డి తమ ఓటు వినియోగించుకున్నారు. వారి వెంట ఖానాపూర్ ఆర్ఐ రాజేశ్వర్, బీఎల్‌వో వరలక్ష్మి ఉన్నారు.

కడెం: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా దివ్యాంగులు, 80 ఏళ్లకు పైబడిన వృద్ధులు ఇంటి వద్దే ఓటు వేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శనివారం ఎన్నికల సిబ్బంది, బీఎల్‌వోలు మండలంలోని లింగాపూర్, చిట్యాల్, ధర్మాజీపేట్ గ్రామాల్లో వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి ఓటు వేయించారు. ఆర్ఐ తక్కన్న, జూనియర్ అసిస్టెంట్ ఫకీరా, బీఎల్‌వో విజయ తదితరులున్నారు.

లక్ష్మణచాంద: మండలంలో హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న 14 మంది ఇళ్లకు వెళ్లి వారు ఓటు వేసేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అధికారులు కాశీరాం, శ్రీనివాస్, నరేశ్ రాథోడ్, గోలి సుజాత, సునీత పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని వట్టోలి, మొహాళ, నగర్, అబ్దుల్లాపూర్, కన్కపూర్ తదితర గ్రామాల్లో శనివారం వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలో 33 మంది ఇంటి వద్ద ఓటు వేసినట్లు పీవో ధర్మపురి తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో ప్రమోద్, రవికాంత్, లస్మన్న, బీఎల్‌వోలు ఉన్నారు.

‘న్యాయవాదుల రక్షణ బిల్లు ప్రవేశపెట్టాలి’

ఖానాపూర్: న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ బిల్లును ప్రవేశపెట్టాలని నిర్మల్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు కవితారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని శివాజీనగర్ కాలనీకి చెందిన సీనియర్ న్యాయవాది వెంకట్ మహేంద్రపై భౌతిక దాడి జరగడంతో శనివారం ఆ యనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు అమ్రిన్ శైలేంద్ర, లింగాగౌడ్, బక్కశెట్టి కిశోర్, మట్టేరి రాజశేఖర్, వెంకటేశ్, శివ, సుమిత్ తదితరులు ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. విద్యుత్ స్తంభంతో అవస్థలు



లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీలో ముథోల్ మండలం ఎడ్‌బిడ్ వెళ్లే మార్గంలో ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. మూలమలుపు వద్దే స్తంభం ఉండటంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదం జరగక ముందే స్తంభం తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: శివకుమార్, విద్యుత్ ఏఈ, లోకేశ్వరం ఫోన్: 94408 11710

పరామర్శ

నిర్మల్‌ఖైసోగేట్: జిల్లా కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు అంకం రాములు శుక్రవారం మృతి చెందారు. శనివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్, ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యనారాయణ ఉన్నారు.